విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 31, జనవరి 2025

కంకరేశారు...రోడ్డు మరిచారు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : గత వైసీపీ ప్రభుత్వంలో పల్లెలు అభివృద్ధికి ఆమడ దరూంగా ఉన్నాయి. గుంతలు పడి మట్టితో ఉన్న దారుల్లో ఎండైనా, వానైనా అవస్థలు పడుతూ రాకపోకలు సాగిం చారు. గ్రామీణ ప్రాంతల రోడ్డు గుంతలు ఉండకూడదని కూటమి ప్రభుత్వ గుంతలు లేని రోడ్లు వేసేందకు చర్యలు చేపట్టింది. దీంతో గ్రామీణ ప్రాంత వాసులు ఆనంద పడ్డారు. తమ గ్రామాలకు తారు, సిమెంట్ రోడ్లు ఏర్పాడుతున్నాయని సంతోషించారు. బొమ్మనహాళ్ మండంలోని కల్లుదేవనహాళ్లి, బండూరు, బొమ్మనహాళ్ గ్రామాల రోడ్డును 3 పనులుగా విభజించి పనులు చేపట్టరు. దీంతో ముందుగా రెండు పనులును ప్రారంభించారు. రూ.55 లక్షలు, రూ.35 లక్షల వ్యయంతో పనులు చేపట్టి పనులు ప్రారంభించారు. కంకర పరిచి అర్ధంతరంగా నిర్మాణాలను ఆపేశారు. ప్రజలు కంకర పరిచిన దారుల్లో రాక పోకలు సాగిస్తున్నారు. రోజులు గడుస్తున్నా అవి పూర్తి కాకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. కల్లుదేవనహాళ్లి నుండి మండల కేంద్రానికి చేరుకువలంటే ద్విచక్ర వాహనలు పంచర్ అయ్యి ఇబ్బందులకు గురువుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హంద్రీనీవా కాలువ వెడల్పు పూర్తి చేయడమే లక్ష్యం

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర - ఉరవకొండ : హంద్రీనీవా వెడల్పు కాలువ పనులు ఒక్క సీజన్లోనే పూర్తి చేస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం ఉరవకొండ నియోజకవర్గం లోని చాయాపురం గ్రామం వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ పనులను, మరియు చిన్న హెూతూరు గ్రామం వద్ద డిస్ట్రిబ్యూటరీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నుంచి జీడిపల్లి వరకు కాలువ వెడల్పు పనులు వేగవంతంగా చేస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాను శాశ్వత కరువు నుంచి విముక్తి చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

రైతులకు డ్రిప్పులు స్ప్రింక్లర్లు పంపిణీ

ఉరవకొండ నియోజకవర్గంలోని 330 మంది రైతులకు గురువారం ఉరవకొండలో మంత్రి పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37,500 హెక్టార్లకు డ్రిప్పు సౌకర్యం ద్వారా నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేశారని అయినప్పటికీ కూడా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కూడా సమాంతరంగా తీసుకెళ్లి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్లస్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం విడపనకల్లు మండల కేంద్రంలో బీసీ కాలనీలో పేదల ఇల్లు వద్దకు వెళ్లి ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించి స్థలాల కోసం దరఖాస్తులను భర్తీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు పూర్తి చేసి కలెక్టరేట్ కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఇంటి పట్టాలు దరఖాస్తులు పూర్తి చేసి పేదలకు న్యాయం జరిగే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నా రాయుడు, మల్లికార్జున, శాంతి పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం...

మొద్దు నిద్రలో సచివాలయ సిబ్బంది

విశాలాంధ్ర-బెళుగుప్ప: మండలంలో శీర్పి గ్రామంలో జెండాకు అవమానం. నిబంధన ప్రకారం తీవర్ణ పతకం జెండా రిపబ్లిక్ డే రోజు ఆవిష్కరించారు. సూర్యుడు అస్తమించే సమయానికి కిందకు జెండా దించాలి. కాని నేటికీ అలాగే వదిలేయడం జెండాకు అవమన పరచడమేనని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం అద్దం పడుతోంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోజు విధులకు కూడా సమయానికి రావడం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. సచివాలయం వాకిలి పక్కన ఉన్నం జెండా కనిపించలేదా.. లేక మాకేమి పట్టడం లేదా అని నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం కావడం లేదు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ : రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ గురువారం వజ్రకరూరు మండలం చిన్న హెూతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్టీయూ జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలన్న ఉద్దేశంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత ఎస్టీయూ వారు రూపొందించిన ఈ మెటీరియల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునీంద్ర, మస్తాన్ వలి,రజనీకుమారి,పిడి ప్రభాకర్, నారాయణ స్వామి, కృష్ణ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పేదోడికి ఇంటి స్థలం ఇవ్వాల్సిందే..

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి వెళ్లి ఇంటి స్థలం లేనివారిని గుర్తించి సమాచారం స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎంగౌస్ పీర్ మాట్లాడుతూ ఇంటి స్థలం లేని ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. మండల తహశీల్దారు కార్యాలయం నందు లబ్ధిదారులని తీసుకొని వారి అర్జీలను తహశీల్దారికి సమర్పించాలని ఆదేశించారు. ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్ బషీర్, పట్టణ ఇంచార్జ్ జీఎం భాష ఇన్సాఫ్ ,కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాకిడి జిలాన్, మైనార్టీ నాయకులు సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచ్‌కు సన్మానం

విశాలాంధ్ర-రాప్తాడు: ఉత్తమ పంచాయతీ సర్పంచుగా ఎంపికై ఈనెల 26వ తేదీన ఢిల్లీలో జరిగిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో నరేంద్ర మోడీ చేతులమీదుగా అవార్డు అందుకున్న రాప్తాడు పంచాయతీ సర్పంచ్ సాకే తిరుపాలును గురువారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత శాలువాతో సత్కరించి, మొమెంటో అందజేసి అభినందించారు. రాప్తాడు పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తామని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు నెట్టెం వెంకటేష్,రాప్తాడు, కనగానపల్లి, ఆత్మకూరు కన్వీనర్లు పంపు కొండప్ప, యాతం పోతులయ్య, గంతి శ్రీనివాసులు అన్నారు.

పాఠశాలకు జేసీ అభిమానుల చేయూత

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏపుగా పెరిగిన కంపచెట్లను గడ్డి మొక్కలను టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో జేసీ అభిమాని అయిన లియోక్లబ్ అధ్యక్షుడు, విజన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విశ్వం జేసీబీ ద్వారా సొంత ఖర్చుతో గురువారం శుభ్రం చేయించారు. నిన్నటి రోజున సోషల్ మీడియా లో ఈ కంప చెట్ల లో పాములు తిరుగుతున్నట్టు వీడియో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే సామాజిక భాద్యత తో తక్షణమే స్పందించిన విశ్వంను హై స్కూల్ స్టాఫ్, గ్రామస్థులు అభినందించారు కార్యక్రమంలో యాడికి టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ తిరుపురం నీలకంఠ గుండా నారాయణస్వామి, రామ చంద్ర, సుభాన్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట స్వామి, రవి,నాగరాజు, తిరు,శివ, కుమార్, చందు, ఫిరోజ్, నరేష్ స్కూల్ హెడ్ మాస్టర్ నాగన్న, ఉపాధ్యాయులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాట్సప్ గవర్నన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏపీలో పరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్‌గా మారుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో ఎంఎల్ఏ విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యను పరిష్కరించడంలో విఫలం అయ్యారన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుక వచ్చిన రాష్ట్రం ఏపీనే అని అన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల పరిధిలో ఉన్న 161 రకాల సేవలు అందించనున్నట్టు తెలిపారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు,పారదర్శకత,జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్‌లో 360 సేవలను అందుబాటులో తేనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగవలసి పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ఆ కష్టాలు పజలకు ఉండవని చెప్పారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా కావలసిన సర్టిఫికెట్లు పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు పొందవచ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

విద్యాశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ వినూత్న నిరసన

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేసి విద్యా సంస్థలను సీజ్ చేయాలని గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పలు విద్యార్థి సంఘాల నాయకులు కళ్ళకు గంతులు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థి మరణానికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని అదేవిధంగా బుధవారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థి నాయకుల పైన నమోదు కేసులు ఎత్తి వేయాలని డిమాండు చేశారు. విద్యా సంస్థల యాజమాన్యులు ఇస్తున్న ముడుపులకు కక్కుర్తి పడుతున్న జిల్లా ఆర్ఐవో వెంకటరమణ నాయక్‌ను సస్పెండ్ చేయాలని డిమాండు చేశారు. విద్యాశాఖ మంత్రి నిజాయితీగా ఉన్నట్లయితే తక్షణమే జిల్లాలో ఉన్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండు చేశారు. లేనిపక్షంలో త్వరలో మీ కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతురాయుడు, ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి పరమేష్,వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ఐక్య విద్యార్థి సంఘం నాయకులు చందు, గిరి, హేమంత్, సాయి, అజయ్, కార్తీక్ ,యశ్వంత్, సోము, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర - అనంతపురం : జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేవిధంగా జిజిహెచ్ పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ సమావేశం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిజిహెచ్ నందు ప్రతి విభాగంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించిన నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖలో ఉన్నటువంటి ప్రతి విభాగంలోని ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి వాటిని భర్తీ చేయుటకు కావలసిన నివేదికలను తయారు చేయాలని అన్నారు.

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆసుపత్రిలో 65 లక్షలతో ఒక ల్యాబ్, 35 లక్షలతో ఒక మొబైల్ క్లినిక్, ప్రభుత్వ ఆసుపత్రిలో మదర్ బెస్ట్ ఫీడింగ్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ..ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి రోజూ ఆస్పత్రికి చికిత్సల కోసం వందలాదిమంది వస్తుంటారని అయితే వారికి సరిపడా సౌకర్యాలు లేవన్నారు. వీటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, జిజిహెచ్ సూపరింటెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున రెడ్డి, డి సి హెచ్ ఎస్ పాల్ రవికుమార్, డిఎంహెచ్ఓ ఈ బి దేవి.కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, విశాల ఫెర్రర్, రవికాంత్ రమణ, ఇతర సభ్యులు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీతాలివ్వండి అంటూ.. అడుక్కోవాలా

జిల్లా కలెక్టర్‌కి మెడికల్ కార్మికుల సమస్యలు మీకు పట్టవా..!

ఎమ్మెల్యే మాపైన జర దయ ఉంచరా..

విశాలాంధ్ర-అనంతపురం: ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో, మెడికల్ కళాశాలలో, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో, నర్సింగ్ కళాశాలలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ గార్డులకు ఈ ఎస్ఐ, ఈపీఎఫ్ తక్షణమే చెల్లించాలని, ఎస్ఐ, ఈపీఎఫ్ చెల్లించని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని, పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, గురువారం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో జరిగే హెచ్ డిఏఫ్ సమావేశంలో అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకట ప్రసాద్ కి,కలెక్టర్ వినోద్ కుమార్‌కి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, వినతిపత్రం సమర్పించారు. కార్మికుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి వి కృష్ణుడు, మెడికల్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి చిరంజీవి, వెంకటేష్, నల్లమ్మ తదితరులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు నుండి శానిటేషన్ పనిచేస్తూ చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులు జీవితాలు ఎప్పుడు ఇలాగే ఉంటాయా, కార్మికుల శ్రమను దోచుకుంటూ కార్మికులకు జీతాలు చెల్లించకుండా, ఈఎస్ఐ ఈపీఎ ఫ్ వారి ఖాతాల్లో జమ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్లను తక్షణమే బ్లాక్లిస్టులో పెట్టాలన్నారు. వారి డిపాజిట్‌లను ఆపాలని కలెక్టర్‌ని, ఎమ్మెల్యే కోరారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఐదు నెలలు వేతనాలు ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సూపర్డెంట్ మాసమస్యలు పట్టావా అని ప్రశ్నించారు. తక్షణమే మెడికల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలి లేనిపక్షంలో ఐదో తేదీ నుండి సామూహింగా సెలవులు పెట్టి దశలవారి ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ యూనియన్ నాయకులు జిల్లా కార్యదర్శి మనోహర్, ప్రశాంత్,రామాంజనేయులు,భార్గవి,మంజుల, లక్ష్మీదేవి, వన్నూరు సాహెబ్, ప్రశాంత్, ధనలక్ష్మి, శేఖర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-గుత్తి: మునిసిపాలిటీ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో గురువారం ఛైర్మన్ వన్నూరు బీ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కమిషనర్ జబ్బర్ మియా ,చైర్మన్ వన్నూర్ బి, వైస్ చైర్మన్లు పద్మలత రెడ్డి,బిందె వరలక్ష్మి, కౌన్సిలర్లు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ అధికారులు ఎజెండాలో రూపొందించిన అంశాలను అధికారులు ప్రసంగ రూపంలో వినిపించారు.అనంతరం కౌన్సిలర్లు తమ వార్డులలో నెలకొన్న డ్రైనేజీ,తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ.. సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి మాట్లాడుతూ పత్రికల్లో వచ్చే వార్తలకు మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీ రుణాలకు దరఖాస్తుల చేసుకోండి

విశాలాంధ్ర-పామిడి: పామిడి మండలం పరిధిలోని వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రాయితి రుణాలు మంజూరు చేస్తుందని, అర్హులు అంత రాలంలో నమోదు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేజోష్ణ, గురువారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు నమోదుకు గడువు ఉంటుందన్నారు. బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు కులాలకు సంబంధించి 2024-25 ఏడాదికి గాను స్వయం ఉపాధి పథకంలో భాగంగా ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని ఆయన అన్నారు. అర్హుల లైన వారు జనరిక్ మందుల దుకాణం కోసం నమోదు చేసుకోవాలని తెలిపారు.

కేటాయించిన లక్ష్యాలు పూర్తిచేయాలి

విశాలాంధ్ర- శెట్టూరు: ఉపాధి హామీ పథకం కింద మండలానికి కేటాయించిన లక్ష్యాలు పూర్తిచేయాలని ఏపీడి రమేష్ నాయక్ సూచించారు. గురువారం ఉపాధి హామీ కార్యాలయం నందు ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామం నుంచి అధిక మొత్తంలో ఉపాధి కూలీలు పెంచే విధంగా ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. డైలీ లేబర్ ఈ మాస్టర్ తదితర పనుల్లో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని గ్రామంలో శ్రమ శక్తి సంఘాలు త్వరగా పూర్తిచేసి పురోగతి సాధించాలని అన్నారు ఫారం పాండ్, డక్ అవుట్ పాండ్, ప్లాంటేషన్ వర్క్స్, ఆర్టికల్చర్ మినీ గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి చేసి విధంగా వాటిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఎక్కడైనా ఉపాధి పనులు కల్పించడం నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాడు, ఎస్సీ ఎస్టీలకు ఉపాధి పనిలో కల్పనలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రఘురామరావు,ఏపీఓ నీరజ,ఈసీ వెంకటరమణ,టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు సురేష్, హనుమంతు కంప్యూటర్ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి గాంధీ

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని గాంధీకి నివాళులర్పించారు.

జిల్లాలో సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో పోలీసులు జిల్లా అంతటా ఏక కాలంలో సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్ నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున 5గంటల నుండీ ఉదయం 7గంటల వరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిల్లోని జాతీయ, రాష్ట్రీయ, జిల్లా రహదారులపై ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి, తదితర నిషేధిత పదార్థాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. టూవీలర్లు, ఆటోలు, కార్లు, లారీలు, లగేజీ వెహికల్స్‌ల్లో చెకింగ్స్ నిర్వహించారు.

నేడు విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: జిల్లాలోని సోమలదొడ్డి నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్ నందు జరిగిన దుర్ఘటనపై గురువారం విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఎస్ ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి వంశీ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల నేడు బంద్ కు పిలుపునిచ్చారు. విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్ కు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అభిషేక్, నాయకులు రాజు, భాను సచిన్ మున్నా బాలు ప్రేమ్ కుమార్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు వలి, భరత్ ,ఎన్ ఎస్ యు ఐ నాయకులు శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

56 సబ్సిడీ యూనిట్లు మంజూరు

విశాలాంధ్ర - నార్పల : మండలంలో సబ్సిడీ రుణాలు అందించడానికి 56 యూనిట్లు మంజూరు అయినట్లు ఎంపీడీవో గంగావతి తెలిపారు. బీసీ కార్పొరేషన్ కు 43, ఈ బీసీ 3, కమ్మ కార్పొరేషన్ 2, రెడ్డి కార్పొరేషన్ 1, కాపు కార్పొరేషన్ 7 యూనిట్లు ఉన్నాయని ఎంపీడీవో తెలియజేశారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

దేవాలయాలను అభివృద్ధి చేస్తాం..



విశాలాంధ్ర-తాడిపత్రి: హిందూ, ముస్లిం, క్రైస్తవ, దేవాలయాలను అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి గురువారము విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని జేసీ నివాసంలో ఆయన మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దేవాలయాల ఆస్తులను, వాటిని ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజలకు తెలియజేస్తానన్నారు. గతంలో అన్ని మతాలకు సంబంధించిన దేవాలయాల ఆదాయాన్ని కొంతమంది వ్యక్తులు మింగేసారన్నారు. అలాగే దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం అయ్యా అన్నారు. కావున హిందూ , ముస్లిం, క్రైస్తవ దేవాలయంలకు సంబంధించిన అన్యాక్రాంతమైన ఆస్తులను పరిరక్షించి, ఆ దేవాలయాలకు వచ్చే ఆదాయాన్ని బ్యాంకులో భద్రపరిచి వాటి వివరాలు ప్రజలకు బహిర్గతం చేస్తామన్నారు. అంతేకానీ తాను ఎవరి మీద ద్వేషంతోను, కుట్రతోను దేవాలయాల ఆదాయాన్ని అడుగుతున్నానని కొంతమంది వ్యక్తులు చెప్పుకుంటున్నారు. తాను అలాంటిదేమీ చేయడం లేదని, తనపై అన్యదా భావించకుండా ప్రతి ఒక్కరూ దేవాలయాల అభివృద్ధికి, ఆస్తుల సంరక్షణకు, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని ఒకచోట భద్రపరచడానికి సహకరించాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 31, జనవరి 2025

నేడు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర - కదిరి : నేడు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ, వైయస్సార్ఎస్‌యు విద్యార్థి సంఘ నాయకులు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ అనంతపురం సోమలదొడ్డిలో ఉన్న నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్‌లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టీ.చరణ్ మూడవ అంతస్తు నుంచి దూకి మృతి చెందడం జరిగిందని, అతని మృతిపై సమగ్రమైన విచారణ చేసి నారాయణ కళాశాల సీజ్ చేయాలని,మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల నుంచి విద్యార్థి సంఘ నాయకులు అనేక రూపాలలో పోరాటాలు చేస్తున్న పోలీస్, విద్యాశాఖ అధికారులు నారాయణ కళాశాల సీజ్, కేసు నమోదు

చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నేడు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్/ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ ప్రకటించినట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు శేషం మహేంద్ర, చంద్ర శేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్,అఖిల్, వైస్సార్సీపీ విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షులు చల్ల చంద్ర, శివశంకర్ రెడ్డి,నరసింహ మూర్తి, వినీత్, బన్నీ, భాను, అంజి, చంద్ర మౌళి,రవి పాల్గొన్నారు.

దేశంలో నిరుద్యోగం తాండవం

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: దేశంలో నిరుద్యోగం తాండవం చేస్తుందని, నిరుద్యోగ సమస్యల విముక్తి కోసం వీరోచిత పోరాటాలు చేద్దామని ఏఐవైఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షులు సంతోష్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఏర్పాటు చేసిన ఏఐవైఎఫ్ జిల్లా మహా సభకు ముఖ్య అతిధులుగా సంతోష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ చేతులు మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏఐవైఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ దేశ సంపద అంతా అంబానీ, అదాని చేతుల్లో ప్రధాని మోదీ పెట్టాడని విమర్శిం చారు. 18 సంవత్సరాల నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలని, సామాజిక నాయ్యం,సమానత్వం, అణగారిన వర్గ ప్రజల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఏఐవైఎఫ్ కే దక్కుతుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ తాను అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని, స్విస్ బ్యాంక్ లోని నల్లధనాన్ని బయటకు తీసి జనదన్ ఖాతాల ద్వారా ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తానని పచ్చి అబద్దాలతో అందలమె క్కారని అధికారం రాగానే అన్నిహామీలు గంగలో కలిపార న్నారు. ఇప్పటికే 22ప్రభుత్వ సంస్థలను ప్రవేట్ పరం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. దేశ సంపద మొత్తం నలు గురి చేతుల్లోనే ఉందని అమ్మేవారు ప్రధాని మోదీ, అమిత్ షా అయితే కొనేవారు అంబానీ,అదాని అన్నారు. తుంగ భద్ర ఎత్తు పెంచి రాయలసీమ ప్రాంతాన్ని

ఎడారి ప్రాంతంగా మార్చడానికి సన్నాహాలు చేస్తుంటే రాయలసీమలోని బిజెపి నాయకులు ప్రశ్నించకూడా ఏమి చేస్తున్నారని నిలదీశారు. మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు మాట్లాడుతూ దేశంలో మతవాదుల శక్తుల పెరుగుదలతో ప్రజాస్వా మ్యానికి ముప్పు వాటిల్లు తుందని, దేశ రాజకీయ వ్యవస్థను ధ్వంసం చేయదా నికి ప్రయత్నం చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టడానికి విప్లవకరం ఉద్యమాలతో యువత మమేకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు,డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్ బాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం నాయకులు కదిరప్ప, కాటమయ్య, పవన్ కుమార్ ఆదెబ్బ,రమణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కిరాణా అంగళ్లలో చోరీ..

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే బుక్కపట్నం రోడ్డులో దర్గా కాంప్లెక్స్‌లో సాయినాథ్ గుప్తా, మహబూబ్ పేర, దుకాణాలలో బుధ వారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తాము దుకాణాలకు తాళాలు వేసి ఇంటికి వెళ్ళామని అర్ధరాత్రి సమయములో సెటర్లకు వేసిన తాళాలను పగలగొట్టి అందులోకి ప్రవేశించి సిగరెట్ బండల్లో సరుకులు చోరీ చేశారు. అలాగే దుకాణ యజమానులైన సాయినాథ్ గుప్తా దుకాణాల లక్ష రూపాయలు నగదు .మహబూబ్ పీరా దుకాణాల్లో 20వేల నగదు 50వేల విలువ చేసే సిగరెట్లు బండలను చోరీ చేశారని బాధితులు తెలిపారు. పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ తిరనందునే గ్రామంలో చోరీలు అధికంగా జరుగుతున్నాయి. చోరీకి పాల్పడిన వారు సీసీ టీవీలో ముగ్గురు యువకులు చోరీకి పాల్పడినట్లు కనపడుతుంది సీసీ కెమెరాలను కూడా దొంగలు ధ్వంసం చేశారు. సంఘటనా స్థలాన్ని సిఐ ఇంధర, పోలీసులు పరిశీలించి బాధితులతో వివరాలు అడిగి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

రసాభాసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-కదిరి : మున్సిపల్ చైర్ పర్సన్ నజీ మున్నిసా, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా జరిగింది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను మున్సిపల్ అధికారులు ప్రవేశ పెట్టగా కౌన్సిలర్ల అభిప్రాయాలు తెలుసు కోకుండా బడ్జెట్ ఎలాప్రవేశపెడతారని కౌన్సిలర్లు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. తమ వార్డుల్లోని సమస్యలను పరిష్కరించనప్పుడు మేము కౌన్సిలర్‌గా ఉండి ప్రయోజనం ఏమని ఆవేదన వ్యక్తం చేశారు. అజెండాలోని కొన్ని అంశాలను తిరస్కరించారు.

దళితులకు రహదారి ఏర్పాటు

విశాలాంధ్ర - తనకల్లు : దళితులు పోకుండా అడ్డగించి ఇద్దరు మహిళలపై దాడి చేసి రహదారిని మూసి వేసిన సంఘటన మండల పరిధిలోని దిగువ బత్తిన వారి పల్లి లో జరిగిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య డివిఎంసి సభ్యులు బశెట్టి రవీంద్రలు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయించారు. రెవిన్యూ అధికారులను రహదారిని చూపమని కోరగా తాహసిల్దార్ శోభా సువర్ణమ్మ స్పందించి ఎస్సై గోపి సమక్షంలో రహదారి అడ్డులు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు తొలగితం కాకుండా చూడాలని వారు కోరారు దళితుల రహదారి సమస్యపై వెంటనే స్పందించి దాడి చేసిన వారిపై కేసు నమోదు రహదారిని ఏర్పాటు చేసిన అధికారులకు గంగులయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు సి శివన్న శంకర్ నారాయణ నరసింహులు వీరనారాయణ సుందరయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదలకు ఇల్ల స్థలాలు కేటాయించాలి : సీపీఐ

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండలంలోని సున్నంపల్లి పంచాయతీ సర్వే నెంబర్ 38-బి గ్రామ కంఠంలోని 1-66 ఎకరాల భూమిని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ నాయకులు తహసిల్దార్ అనంతాచారికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ఉత్తర్వుల మేరకు మూడు సెంట్లు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని నాయకులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆంజనేయులు, పూల శ్రీనివాసులు, చలపతి, రామచంద్ర, సుధాకర, రత్నబాయి తదితరులు పాల్గొన్నారు.

మలేరియా పట్ల అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మలేరియా వ్యాధి పట్టా ప్రజలకు అవగాహన పూర్తి దశలో కల్పించాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి సిబ్బంది యొక్క హాజరు పట్టికను తనిఖీ చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ నిర్వహించే అన్ని రిజిస్టర్లు రికార్డులను తనిఖీ చేశారు. యాక్టివ్ సర్వే లైన్స్ పాసివ్ సర్వే లైన్స్ లో రక్తపూతలు వస్తున్నాయా.. అలాగే అందులో ఏమైనా మలేరియా పాజిటివ్స్ ఉన్నాయేమో.. ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ ను అడగడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుడు గాంధీజీ

విశాలాంధ్ర-ధర్మవరం: మన దేశ స్వతంత్ర పోరాట దశను మార్చి, స్వాతంత్ర్యం సాధనకు అనేక మందిని ప్రభావితం చేసి, భారతదేశానికి స్వాతంత్ర్యం రావటంలో తన వంతు కృషి చేసిన మహనీయుడు గాంధీ జీ అని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి,డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాబోయే తరాలు స్వాతంత్ర్య పోరాట గాథలు మరిచిపోకుండా, స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తిని అందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ముడుపుల మాయలో.. విద్యాశాఖ అధికారులు

విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

విశాలాంధ్ర-ధర్మవరం: ఉద్యమాలు చేసే నాయకుల పైన కేసులు విద్యార్థిని చంపిన నారాయణ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వివిధ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కి పిలుపునిచ్చారు. విద్యార్థి మరణానికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి తన నిజాయితీగా ఉంటే తక్షణమే జిల్లాలో ఉన్న నారాయణ

విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో త్వరలో మీ కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ నామాల నాగార్జున ఏ ఐ ఎస్ బిజిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోతులయ్య జగదీష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ వైయస్సార్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు పురుషోత్తం ఏ ఐ ఎస్ బి నాయకులు తరుణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ ,విక్కీ తదితరులు పాల్గొన్నారు.

గంటల తరబడి నిలబడే ఉండాల్నా సారూ..

కలెక్టరేట్‌కు వస్తే అర్జీదారులకు కష్టాలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి కలెక్టరేట్ కు జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై విన్నవించుకునేందుకు జనం వస్తూ ఉంటారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక తో సంబంధం లేకుండా నిత్యం ఏదో ఒక సమస్య మీద ఇక్కడికి ప్రజలు విచ్చేస్తుంటారు. ముఖ్యంగా రెవిన్యూ సమస్యల మీద జాయింట్ కలెక్టర్ ను కలిసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. అయితే జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గంటల తరబడి నిల్చుని ఉండాల్సి వస్తోంది. వృద్ధులు వికలాంగులు వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు అలా నిల్చుని ఉండాలంటే ఇబ్బంది పడుతున్నారు. చాంబర్ కు దూరంగా కుర్చీలు ఉండడం వల్ల అక్కడ కూర్చుంటే జెసి చాంబర్ నుంచి పిలిచినా కూడా

వినబడకపోవడంతో కష్టమైనా నిల్చుని ఉంటే సమస్య విన్నవించుకుని వెళ్ళిపోవచ్చు అని తప్పని పరిస్థితిలో జనం అలానే పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి జెసి ఛాంబర్ సమీపంలో కుర్చీలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు.

సరిహద్దు చెక్ పోస్ట్‌ను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని నందరజన పల్లి సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్‌ను గురువారం ఆర్డీఓ ఆనంద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తాహసిల్దార్ సుబ్బారావుతో మాట్లాడుతూ మండలంనుంచి ఇసుకను కర్ణాటక ప్రాంతానికి అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఇసుకను అవసరం మేరకు తీసుకోవాలని ఆలా కాకుండా నిబంధనలు అతిక్రమించి అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పావన్నారు. మండలంలో జీరిగే వివిధ నిర్మాణ పనులకు ఇండెంట్ ద్వారా అనుమతులు తీసుకోవచ్చని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ఆర్డీవో ఇరిగేపల్లి గ్రామ సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గ్రామసచివాలయ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలను అందించాలన్నారు. ఆర్డిఓ వెంట తాహసిల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర్ సీనియర్ సహాయకులు గురన్న తదితరులు ఉన్నారు.

కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక ప్రాథమిక వైద్యశాలలో గురువారం కీటక జనిత వ్యాధులపై కడప మలేరియా జోనల్ అధికారి డాక్టర్ కె.లక్ష్మణ్ నాయక్ సత్య సాయిజిల్లా మలేరియా సహాయ అధికారి లక్ష్మి నాయక్ ఎంపీఈవో జెడ్ ఎమ్ ఓ అధికారి నిత్య పూజయాకడప ఎస్ ఎండి భాష ప్రాథమిక వైద్యశాల ఆకస్మిక తనిఖీల్లో భాగంగా గ్రామస్తులతో కీటక జనిత వ్యాధులు గురించి అవి ఎట్లా వస్తాయి నివారణ మార్గాలు తదితర విషయాలుపై అవగాహన కల్పించారు వారి సందర్భంగా గ్రామంలో నీటి తొట్టెల్లో లార్వాలు ఏమైనా ఉన్నాయని పరిశీలించారు ల్యాబ్ టెక్నీషియన్ శ్రవణ్ తో మలేరియా డెంగ్యూ జ్వరాల కేసులు నమోదయాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమశేఖర్ రెడ్డి డాక్టర్ భాగ్యలక్ష్మి స్టాఫ్ నర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీలోకి భారీ చేరిక..

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని శాంతినగర్ 4వ వార్డులోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ పెద్ద లింగమయ్య, చిన్న లింగమయ్య, వారి అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి.యమ్. శేఖర్ అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి పార్టీ కండువా వేసి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, సత్య కుమార్ యాదవ్‌ను ధర్మవరం శాసనసభ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఈ నియోజకవర్గంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కార్యాలయ సిబ్బంది, అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, సాకే ఓబులేసు ,డోల రాజారెడ్డి, రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, బిజెపి నాయకురాలు లీలావతి, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, కృష్ణాపురం షాహిన్నా అహ్మద్, అంగజల రాజ, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని హెూట్టెబెట్ట,కల్లురొప్పం గ్రామాల్లో మడకశిర పశువైద్య సంచాలకులు ఏడి అమర్ అధ్వర్యంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో గొర్రెలు,మేకలు పశువులు,ఉన్న రైతులు నట్టల నివారణ మందులను మాశుచి టీకాలు పాడి రైతుల పశువులకు దూడలకు నట్టల నివారణ మందులు చూలు నిల్వని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జేవివో వెంకటేశులు,ఎల్.ఎస్.ఏ శశికళ,హెూట్టేబెట్ట వెటర్నరీ అసిస్టెంట్లు శశికుమార్ మాసప్ప,మాలింగప్ప,కవితలు పాల్గొన్నారు.

న్యాయవాదికే న్యాయం జరక్కపోతే..

సామాన్యుడి పరిస్థితి ఏంటి..!

విశాలాంధ్ర - పుట్టపర్తి : సోమందేపల్లి మండలం మండ్లి గ్రామంలో న్యాయవాది జగదీష్ తన సొంత ఇల్లు నిర్మాణం చేస్తుండగా తన ఇంటి పైన 220 కెవి విద్యుత్తులైన్ అధికారులు మారుస్తున్నారని న్యాయవాదికే న్యాయం జరగకపోతే సామాన్యుని పరిస్థితి ఏంటి అని న్యాయవాది జగదీష్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు ఈ మేరకు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది జగదీష్ మాట్లాడుతూ పక్క భూమిలో వెళ్తున్న 220 కెవి విద్యుత్తు లైన్‌ను మాభూమిలోకి మార్చారని పోలీస్ ప్రొటెక్షన్ నడుమ పనులు చేయిస్తున్నారంటూ న్యాయవాది జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. నేను న్యాయవాద వృత్తిలో ఉన్నప్పటికీ మా తండ్రి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో మా పొలం మీదుగా 220కె వి విద్యుత్ లైన్ ఏర్పాటు పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిసి సమాచార హక్కు

చట్టం ద్వారా వివరాలు కోరగా పక్క పొలంలో వెళ్తున్న లైనును మా పొలంలోకి అధికారులు ఏ మార్చినట్లు తెలిపారు. గ్రామంలో నివాసగృహానికి అనువైన స్థలం లేదని పొలంలో ఇల్లు నిర్మించుకుందామని అన్ని వనరులు సమకూర్చుకున్న సమయంలో అధికారులు ఇలా అడ్డగోలుగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. 40 మంది పోలీసు పహారా నడుమ రెండు రోజులుగా పనులు చేస్తున్నారని తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పనులు చేస్తున్నట్లు స్థానిక రెవెన్యూ ,విద్యుత్ అధికారులు చెబుతున్నారని, ఇదే విషయమై ఉన్నతాధికారులను అడిగితే తాము ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదని చెప్పారన్నారు. మా పొలం పక్కన భూమిలో లైన్ వెళ్లాల్సి ఉండగా అధికారులు వారి పలుకుబడికి తలొగ్గి మమ్మల్ని అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

మహాత్మా.. మన్నించు

విశాలాంధ్ర-పుట్టపర్తి: దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన మన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, వర్ధంతికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఆ మహాత్ముని స్మరించుకుంటూ ఆయనకు నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడడం పరిపాటి. అలాంటి మహాత్ముని వర్ధంతిని సాక్షాత్తు కలెక్టరేట్ కార్యాలయ అధికారులే విస్మరించారు. మహాత్మా గాంధీ వర్ధంతి రోజున కనీసం ఆయనను స్మరించుకునేలా ఒక చిత్రపటానికి నివాళి అర్పించకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కలెక్టరేట్ అధికారి యంత్రాంగం ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఒక పది నిమిషాల సమయం కేటాయించి నివాళులర్పించకపోవడం ఏంటని ప్రజాసంఘాల నాయకులు మేధావులు స్వాతంత్ర సమరయోధులు ప్రశ్నిస్తున్నారు.

నీటి ఊటను అరికట్టండి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని చెరువు నుంచి ప్రధాన పంట పొలాలకు వెళ్ళు కాలువల ద్వారా ఊటనీరు పలు వీధుల గుండా ప్రవహిస్తుందని వెంటనే అధికారులు చర్యలు చేపట్టి ఊట నీరును ఆపాలని ఇరిగేషన్ జేఈ జమున బాయికి సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు సంజీవ రాయుడు, టిడిపి నాయకుడు చిన్నకృష్ణ వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు పూర్తి స్థాయిలో నిలవడం వలన రైతుల పంట పొలాలకు కాలులు ద్వారా నీటిని వదిలారని, ఇరిగేషన్ శాఖ అధికారులు కాలువలు సరిగా మరమత్తు చేయకపోవడం వలన కాలువల ద్వారా ఊట నీరు ప్రవహిస్తుందని, కావునవెంటనే అధికారులు చర్యలు చేపట్టి కాలువల ద్వారా ఊట నీటిని అరగట్టాలని తెలిపారు. అదేవిధంగా కాలవలను మరమ్మత్తు చేయాలని కోరారు.

ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ స్వతంత్ర పోరాట దశను మార్చి, స్వాతంత్ర్యం సాధనకు అనేక మందిని ప్రభావితం చేసి, భారతదేశానికి స్వాతంత్ర్యం రావటంలో తన వంతు కృషి చేసిన మహనీయుడు అనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మనోహర్, మల్లెల నారాయణస్వామి, రంగనాయకులు, వెంకటపతి, చికెన్ చంద్రసేన, గాజుల చంద్ర అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ గంగాధర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెల పింఛన్ పంపిణీ చేసే సచివాలయ సిబ్బంది అంగనవాడి కార్యకర్తలకు పింఛన్ పంపిణీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉదయం 6 గంటలకే ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. అలాగే ఒకటవ తేదీనే మండల వ్యాప్తంగా 100% పింఛన్ పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈవోఆర్డి నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, హరీష్ సచివాలయ సిబ్బంది అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - నంబులపూలకుంట : మండల కేంద్రంలో గురువారం డాక్టర్ ఆనంద్ వర్ధన్,నోడల్ పర్సన్ రాధమ్మ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుష్టు వ్యాధి నివారణపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంట్లో కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే చేపట్టామని తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఈ సర్వే చేపట్టనున్నామని, ప్రజలందరూ సహకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్ కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేట-రామ్ నగర్‌లో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఫిబ్రవరి 8వ, తొమ్మిదవ తేదీలలో రెండు రోజులపాటు ఏడవ స్టేట్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ యొక్క కరపత్రాలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ గోపాల్ నాయక్‌తో పాటు యువర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ వారు పట్టణంలోని మెయిన్ బజార్లో గల స్వాతి క్లినిక్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారు మోహన, ఉపాధ్యక్షులు కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆసక్తి గల క్రీడాకారులు సెల్ నెంబర్ 9912647372 కు గాని ల్యాండ్ నెంబర్ 08559 -221813కి గాని సంప్రదించవచ్చునని తెలిపారు. చెస్లో పాల్గొనేవారు ప్రవేశరుసు 600 రూపాయలు ఉంటుందని తెలిపారు. మొత్తము ప్రైజులు 60 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలా ప్రభాకర్, చాంద్ బాషా, రాధాకృష్ణ ,రమేష్ బాబు, బండ్లపల్లి రంగనాథ్, డాక్టర్ . సుబ్బారావు, వై కే శ్రీనివాసులు, బండి నాగేంద్ర, కలీల్, మల్లికార్జున, వినోద్ కుమార్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల హాకీ జట్ల ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫిబ్రవరి ఒకటవ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా జూనియర్, సీనియర్ మహిళ హాకీ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, హాకీ శ్రీ సత్యసాయి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సూర్య ప్రకాష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ హాకీ పోటీలలో పాల్గొనుపోవు జూనియర్ క్రీడాకారులు 01-01-2006 తర్వాత, సీనియర్ క్రీడాకారులు 01-01-1996 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. ఆసక్తిగల హాకీ క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ తీసుకొని రావాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని హాకీ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పాత్రికేయుల పట్ల ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు

విశాలాంధ్ర-ధర్మవరం: పాత్రికేయుల పట్ల ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వ్యాఖ్యలు విచారకరం అని బహుజన్ సమాజ్ పార్టీ ధర్మవరం ఇంచార్జి సాకే వినయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాత్రికేయుల పట్ల ఆయన చేసిన వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదన్నారు. ఎమ్మెల్యే దుర్భాషలు, జర్నలిస్టులకు బెదిరింపు హెచ్చరికలు పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సూత్రాలపై దాడి అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారు జవాబుదారీగా ఉండాలన్నారు. జర్నలిస్టుల హక్కులను గౌరవించడం, రక్షించడం ప్రజా ప్రతినిధుల విధి అన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎద్దుల బండిని ఢీకొన్న బులోరో..

విశాలాంధ్ర-తనకల్లు : మండల పరిధిలోని పరాకువాండ్లపల్లి వద్ద జాతీయ రహదారి 42 నందు గురువారం ఎద్దుల బండిని బొలెరో వాహనం ఢీకొని ఒక ఎద్దు మృతి ఒక వ్యక్తికి గాయాలు అయిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే తనకల్లుకి చెందిన వెంకటరమణ తన ఎద్దుల బండితో పరాకువాండ్లపల్లి నుండి తనకల్లుకు వస్తుండగా తనకల్లు నుండి కదిరి వైపు వెళుతున్న బులోరో కేఏ 34సి 9415 నెంబర్ గల వాహనం చెరువు కట్ట సమీపంలో ఎద్దుల బండిని వేగంగా ఢీ కొనడంతో ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది, ఎద్దుల బండి యజమాని వెంకటరమణ గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ గోపి సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 31, జనవరి 2025

అడ్డంకులు తొలగించి.. నిధులివ్వండి

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

విశాలాంధ్ర-అనంతపురం : రాప్తాడు నియోజకవర్గంలో తాగు నీటి పైప్ లైన్ల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుకున్న అడ్డంకులను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం ఆమె కలెక్టరేట్ లో ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో కలసి కలెక్టర్‌ను కలిశారు. అంతకముందు రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లో ఉన్న తాగునీటి సమస్య, పైప్ లైన్ నిర్మాణాలు తదితర వాటి గురించి చర్చించారు. అధికారుల నుంచి అన్ని వివరాలు తీసుకున్న తర్వాత కలెక్టర్‌ను కలిశారు. ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాలకు త్రాగునీటి పైప్ లైన్స్ ఏర్పాటు గురించి చర్చించారు. పంపనూరు ఫారెస్ట్ లో 2.1కిలోమీటర్లు క్లియరెన్స్, వేపచెర్ల - గొరిదిండ్ల ఫారెస్ట్ లో 1కిలోమీటర్ క్లియరెన్స్, కూడేరు మండలం చోళసముద్రం గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పెండింగ్ పనులు పూర్తైతే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీరు త్వరగా వస్తుందన్నారు. జలజీవన్ పథకం కింద పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు మండలంలోని 25గ్రామాలకు,అనంతపురం రూరల్ మండలంలోని 23గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలనే ప్రతిపాదనలో భాగంగా ఆత్మకూరు మండలానికి 35కోట్లు మంజూరు చేయగా.. 28కోట్ల పనులు జరిగినట్టు వివరించారు. అనంతపురం రూరల్ మండలానికి 26కోట్లు మంజూరు చేయగా 9కోట్ల పనులు జరిగాయన్నారు. రాప్తాడు మండలానికి 3కోట్లు మంజూరు చేయగా ఎలాంటి పనులు జరగలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్.డి.ఏ ప్రభుత్వం వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని.. ఇందులో భాగంగా ఈ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. అలాగే వేసవిలో తాగునీటి సమస్య రాకుండా గ్రామాల్లో ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని చోట్ల ట్యాంకర్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, మరికొన్ని చోట్ల బోర్ల నీటి లభ్యత గురించి ముందే తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాప్తాడు సమీపంలో జాకీ పరిశ్రమ కోసం స్థలం కేటాయించి.. పనులు చేపడితే అప్పట్లో రాజకీయ ఒత్తిళ్లతో పరిశ్రమ ఏర్పాటు కాలేదన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం తరుపున జాకీ పరిశ్రమతో మళ్లీ సంప్రదింపులు జరిపి.. తిరిగి పరిశ్రమ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. జాకీ పరిశ్రమ అంగీకరించకపోతే.. కొత్తగా గార్మెంట్స్ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పించాలన్నారు. మరోవైపు పీఏబిఆర్ కుడికాలువ చెరువుల కందించే నీరు ఇప్పటికే నిలిపివేశారని.. అయితే కనీసం 20శాతం కూడా చెరువులు నిండలేదన్నారు. ఈ చెరువులకు కనీసం 50 నుంచి 60శాతం వరకు అయినా నింపితే వేసవిలో సాగు, తాగునీటి సమస్య ఉండదన్నారు. వచ్చే నెల 15 వరకు చెరువులకు నీరందించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు కాకుండా వెడల్పు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. లైనింగ్ చేస్తే.. చాలా వరకు రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. రైతుల తరుపున ఈ విజ్ఞప్తిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తన పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తామని.. కొన్ని ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ జిల్లాలో టూరిజంకు సంబంధించిన (శాశ్వతమైనఅనంతపురం) పేరుతో హెరిటేజ్ టూరిజం సర్క్యూట్,ఎకో టూరిజం సర్క్యూట్, రిలీజియస్ సర్క్యూట్, అనంతపురం క్లస్టర్, కళ్యాణదుర్గం క్లస్టర్, తాడిపత్రి క్లస్టర్ బ్రోచర్లను ఎమ్మెల్యే పరిటాల సునీతకు అందజేశారు. జిల్లాలో ప్రాచీన దేవాలయాలు, కట్టడాలు వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యువ ఆవిష్కరణలు.. ఉజ్వల ప్రగతి

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ : యువ ఆవిష్కరణలు.. ఉజ్వల ప్రగతికి నాంది అవుతాయని జేఎన్టీయూ ఏ ఇంచార్జ్ వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. గురువారం పివికెకె డిప్లొమా కళాశాలలోస్వాధ్యాయ-2025 రెండు రోజుల జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ గురువారం ఘనంగా వీసీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, పాలిటెక్నికల్ డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ వైభవ్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ బండి రమేష్ బాబు, ఎంబీఏ ప్రిన్సిపల్ సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థుల్లో వైజ్ఞానిక ఆవిష్కరణలు, పరిశోధన ధోరణి పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరమని, స్వాధ్యాయ అంటే స్వయంగా అధ్యయనం చేసుకోవడం అని వ్యాఖ్యానించారు. విద్యార్థుల ప్రాజెక్టులు అత్యంత సృజనాత్మకంగా, ప్రయోగాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. డిప్లొమా విద్య ఉజ్వల భవిష్యత్తుకు బలమైన అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాధ్యాయను ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులు రూపొందించిన నమూనాలు రాష్ట్ర స్థాయిలో బహుమతులు గెలుచుకుంటున్నాయని తెలిపారు. ఈ ఏడాది 155 ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చాయని, వాటిని వీక్షించేందుకు 3700కి పైగా విద్యార్థులు వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విచ్చేశారని వివరించారు.

ప్రదర్శన నమూనాలు... స్మార్ట్ అగ్రికల్చర్ మానిటరింగ్ సిస్టమ్ - ఖచ్చితమైన వ్యవసాయానికి భవిష్యత్ పరిష్కారం, ఇంటెలిజెంట్ హెల్త్‌కేర్ అసిస్టెంట్ - ఏ ఐ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ, ఫేస్ ఎమోషన్ రికగ్నిషన్ - మానవ పరస్పర చర్యలో ఏఐ వినియోగం,వరద నిర్వహణ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థ-విపత్తు నివారణలో కీలకమైన పరిష్కారం,ఎలక్ట్రిక్ కార్-పర్యావరణ హితమైన భవిష్యత్ రవాణా పరిష్కారం, నదుల శుభ్రత బోట్ - జల వనరుల పరిరక్షణకు వినూత్న ఆవిష్కరణ,ఉద్యోగ సమాచార పోర్టల్ - ప్రతిభ అవకాశాల మధ్య గాపాన్ని తగ్గించే ప్లాట్‌ఫాం, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి - వ్యర్థాలను శక్తిగా మార్చే పరిష్కారం. కళాశాల యాజమాన్యం, అకాడమిక్ డీన్,విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేలా రెండు రోజుల పాటు ఈ ప్రదర్శన కొనసాగనుంది. కార్యక్రమం కోసం ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించండి

విశాలాంధ్ర - కొత్తచెరువు : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని. పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. కొత్త చెరువులోనే శ్రీ చైతన్య పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత ఉద్యోగాల్లో పొందాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు గురికాకుండా మంచి మార్గంలో ప్రయాణించాలన్నారు. సోషల్ మీడియా సైబర్ నేరాల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఇంధర ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌పై చర్యలు గైకొనండి

విశాలాంధ్ర-ధర్మవరం : రొల్ల మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు గైకొనాలని ఏపీ ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే కలంకంగా వచ్చేలాగా ప్రిన్సిపాల్ మైలారప్ప ప్రవర్తించారని తెలిపారు. అంతేకాకుండా గణతంత్ర దినోత్సవం రోజున అతనికి అవార్డు రావడం అదే రోజు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ మాంసంతో కూడిన పార్టీని పెట్టడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. అంతేకాకుండా పాఠశాలలో కూడా విద్యార్థులకు చికెన్ బిర్యానీ చేయించడం దారుణమని తెలిపారు. కావున ఆ ప్రిన్సిపాల్ ని బాధ్యునిగా చేస్తూ శాఖపరమైన చర్యలు తీసుకొని అవార్డును రద్దు చేయాలని, ఈ విషయాన్ని డీఎస్ఓ దృష్టికి తీసుకొని వెళ్లినా కూడా చర్యలు తీసుకోకపోవడం దారుణమని తెలిపారు. పాఠశాలకు చికెన్ సరఫరా చేసే వెండర్ రామాంజనేయులు కాంట్రాక్టర్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లాలోని అన్ని ప్రజా సంఘాలు పాఠశాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అంతేకాకుండా గుంతకల్ ఎమ్మెల్యే జయరాం పాత్రికేయులు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పాత్రికేయులు వార్తలు వాస్తవాలు లేకపోతే అందుకు తగ్గట్టుగా నిబంధనల ప్రకారం న్యాయస్థానాలను సంప్రదించాలి తప్ప, బెదిరింపులు చేయరాదని తెలిపారు. ఎమ్మెల్యే పాత్రికేయులకు బేసరత్తుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

శ్రీశైలంలో ఆకట్టుకున్న శ్రీ లలిత నాట్య కళానికేతన్ ప్రదర్శన

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీశైలం లో జనవరి 28, 29 తేదీలలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయం ఆహ్వాన మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మనకు చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ వారి శిష్య బృందం ధర్మపతంలోని బ్రహ్మరి వేదికపై 40 మంది శిష్య బృందంతో నిర్వహించిన నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. నాట్య ప్రదర్శనలో శివనామ నృత్యములు దేవి నాట్యములు ప్రదర్శించిన తీరు అందరిని ముగ్ధుల్ని చేసింది. ప్రేక్షకుల చప్పట్లు మారుమోగాయి. అదేవిధంగా బాబు బాలాజీ కుమార్తెలు హర్షశ్రీ రామ లాలిత్యా చేసిన జంట నాట్యములు ప్రేక్షకులను, వీక్షకులను, ఎంతగానో అలరించాయి. అనంతరం ఆలయ పిఆర్ఓ శివారెడ్డి చేతులమీదుగా అందరికీ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేశారు. నాట్య ప్రదర్శన చేసిన 40 మందిని ప్రత్యేకంగా వీఆర్వో శివారెడ్డి అభినందన శుభాకాంక్షలు తెలిపి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రెండు రోజుల కార్యక్రమం కొరకు ధర్మవరం నుండి 200 మంది పిల్లల తల్లిదండ్రులు రావడం కూడా జరిగిందని బాబు బాలాజీ తెలిపారు. దేశ, రాష్ట్ర, జిల్లాల వారీగా తమ ప్రదర్శనను ఇవ్వడం జరుగుతోందని, భారతీయ సంస్కృతి కలలను విస్తరింప చేయడమే మా ధ్యేయము అని బాబు బాలాజీ తెలిపారు.

పార్థివ దేహానికి నివాళ్లర్పించిన ఎంపీపీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలంలోని మర్తాడు గ్రామానికి చెందిన ముదిగుబ్బ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి అత్త లక్ష్మీకాంతమ్మ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ వెళ్లి పార్టీ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండల పరిధిలోని పుల్లంపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ గారి 77వ వర్ధంతి వేడుకలను ఉపాధ్యాయులు ఆ గ్రామ ప్రజలు విద్యార్థులు నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ జయరామిరెడ్డి తనతోటి సాహెూ ఉపాధ్యాయులు మరియు పాఠశాల కో మెంబర్స్ ఆర్, ప్రభాకర్ రెడ్డి మరియు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు విద్యార్థులు అందరూ కలిసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం అందరూ కలిసి జాతిపిత మహాత్మా చిత్రపటం ముందర నివాళులు అర్పించారు.

క్రొత్త పైప్ లైన్‌తో తాగునీటి పరిష్కారం

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రిఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డిఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ రుద్రమనాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని సర్పంచ్ పందు అనురాధ పంచాయతీ ఈవో అశ్వత్థ నాయుడు ఎంపీడీవో వీర్రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వేములపాడు రోడ్డు వద్దనున్న పంప్ హౌస్ నుండి యాడికి గ్రామానికి మంచినీటిని సరఫరా చేసే పైపు లైన్ పగిలిపోవడంతో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు యాడికి గ్రామంలోని ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదని పగిలిన పైపు లైన్ స్థానంలో పంప్ హౌస్ నుండి తిప్పారెడ్డిపల్లి రస్తా వరకు ఐదు ఇంచుల క్రొత్త పైప్ లైన్ వేయించారు.ఎన్నో రోజుల నుండి చెత్త పేరుకుపోవడంతో డ్రైనేజీలు శుభ్రపరుస్తుండడంతో స్థానిక ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

విశాల ఫెర్రర్ వికలాంగుల భవనం ప్రారంభం

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణం పరిధిలోని కొండాపురం సమీపాన విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమైక్య భవనం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గురువారం ప్రారంభించారు. మాట్లాడుతూ పంచాయతీ ప్రజలు, రైతులు సచివాలయం సేవ లను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మనూరు ఈశ్వర్, తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో తేజోష్ఠ, బొల్లు శ్రీనివాసులు రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ, మండ్ల శ్రీనివాసులు, రంగస్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సహకరిస్తాం

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: ఉమ్మడి అనంత జిల్లాల అభివృద్ధికి సహకరిస్తాం అని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. గురువారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జడ్పి సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ,ఉమ్మడి అనంత పురం జిల్లా అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా 63 మండలాల అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేశామని చెప్పారు. అగలి మండల జడ్పిటిసి 15రోజుల క్రితమే నివేదికలిచ్చారని వాటిని పరిశీలించి 30 లక్షలరూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ మండలం పై తనకు ఎలాంటి పక్షపాతం లేదని,ఆమండలానికి మరిన్ని నిధులను కూడా నివేదికలను పరిశీలించి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వెనుక బడిన తరగతుల సంక్షేమం,జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ, సూపర్ సిక్స్ అమలు చేసే బాధ్యత తమకూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3000 నుంచి 4 వేలకు పెన్షన్లను పెంచారని,అలాగే దివ్యాంగులు తదితరులు కూడా పింఛన్లను పెంచారని, క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటవ తేదీనపెన్షన్ అందిస్తున్నామని, ఆ రోజున ప్రభుత్వ సెలవు ఉంటే ఆ తేదీకి ముందు రోజే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. మడకశిర ఎమ్మెల్యే యం.యస్.రాజు మాట్లాడుతూ, సవేరా ఆసుపత్రి నందు సీఎం రిలీఫ్ ఫండ్ కింద బిల్లులు ఇవ్వమన్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తమ నియోజకవర్గంలో 108 అంబులెన్స్ పనిచేయటం లేదని వాటిని మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. చిలమత్తూరు మండల జడ్పిటిసి మాట్లాడుతూ మా మండలంలో రెగ్యులర్ అధికారులు లేరని, ఇన్చార్జిలు కొనసాగుతున్నారని, అక్కడ రెగ్యులర్ అధికారులను నియమించాలని కోరారు. అలాగే కంది పంట పండించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందివ్వాలన్నారు. మరొక జడ్పిటిసి మాట్లాడుతూ, జిల్లా కేంద్ర కార్యాలయంలో పనుల నిమిత్తం ఇతర మండలాల నుంచి వచ్చే జిల్లా పరిషత్ సభ్యులకు జిల్లా పరిషత్ అతిథి గృహం అందుబాటులో లేదని, వెంటనే మరమ్మతులు చేపట్టి సభ్యులు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కలుగజేసుకుంటూ జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.సమావేశంలో రాష్ట్ర మంత్రి సవిత, హిందూపురం ఎంపీ, బీకే.పార్థసారథి, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ మంగమ్మ, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జెడ్పీ సీఈఓఆర్.రామచంద్రారెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతం దిశగా కమిటీలు

విశాలాంధ్ర - అగళి : వైసీపీ బలోపేతం దిశగా గ్రామ,మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప పేర్కొన్నారు. స్థానిక శకరేశ్వర స్వామి దేవాలయంలో గురువారం వైఎస్ఆర్సిపి గ్రామ మండల కమిటీల ఏర్పాటు పై కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తాలూకా సమన్వయకర్త ఈరలకప్ప, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతంచేసేందుకు గ్రామ కమిటీలు మండల కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ఇందులో భాగంగా అగళి మండలం నుంచి గ్రామ కమిటీ మండల కమిటీ ఏర్పాటుకు మండల నాయకులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రామాపురం జయకుమార్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు జయరామప్ప, హనుమంతురాయప్ప శివకుమార్, మధు,సర్పంచ్‌లు వెంకటస్వామి, ముద్ద రాజు రామకృష్ణప్ప, కృష్ణప్ప, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహనుండాలి

విశాలాంధ్ర-శెట్టూరు : జాతీయ మహిళా కమీషన్ జాతీయ న్యాయ సేవాదికారసంస్థవారి ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును మండలంలోని మహిళా సమైక్య కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయ వాదులు పార్థసారథి దాదా ఖలందర్‌లు హాజరై వారు మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగిఉండాలని అన్నారు.ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి ఇంచార్జ్ఎంపీడీఓ రఘురామరావ్,వెలుగు ఏపియం గంగన్న మండల సమాఖ్య అధ్యక్షులు గోవిందమ్మ,రామలక్ష్మమ్మ లు పాల్గొన్నారు.

పోలీసుల అవగాహన సదస్సులు

విశాలాంధ్ర-గార్లదిన్నె: మండలంలో సీసీ కెమెరాలు, సైబర్ నేరాలపై పోలీసులు విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ మహమ్మద్ గౌస్లు వ్యాపారస్తులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ప్రతి వ్యాపారస్థుడు కచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అంతేకాకుండా పబ్లిక్ ప్రాంతాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

దాసప్పను పరామర్శించిన గుండుమల తిప్పేస్వామి

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని మధూడి పంచాయతీ మధూడి గొల్లహట్టి గ్రామానికి చెందిన మడకశిర నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు కెంచప్ప యాదవ్ సోదరుడు దాసప్ప హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూన్నా అయనకు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సూచన మేరకు బెంగళూరులోని సప్తగిరి ఆసుపత్రిలో చికిత్స పొంది గురువారం డిశ్చార్జ్ అయిన సందర్భంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి దంపతులు దాసప్పను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. వైద్యాచికిత్సల కోసం ఖర్చు పెట్టిన మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం ఉపాధ్యక్షులు కేంచప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు సడలించి కందులు కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: కందులకొనుగోలుకు సంబంధించి నిబంధనలను సడలించి రైతుల వద్ద నుంచి కొనుగోలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు వైసిపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఉరవకొండ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను వైసిపి నాయకులు కలిసి రైతులు ఇబ్బందులను తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కందుల కొనుగోళ్లపై ప్రభుత్వం విధించిన నిబంధనల వల్ల రైతులు కందులను అమ్ముకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వంతో చర్చించి నిబంధనలు సడలించి కందులు కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, సిద్ధార్థ, నాగరాజు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలు సాధిద్దాం..

విశాలాంధ్ర-బుక్కపట్నం: గాంధీజీ కలలగన్న ఆశయాలు కొనసాగించి ఆయన అడుగుజాడల్లో పయనిద్దామని సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఆర్య వైశ్య సంఘం నాయకులు ప్రశాంత్ కుమార్ తెలిపారు. గాంధీజీ వర్ధంతి గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నందు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా వారు గాంధీజీ చేసిన సేవలను కొనియాడుతూ, గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లం మల్లికార్జున, సయ్యద్ బాషా, సామకోటి ఈశ్వరయ్య కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండలంలోని బీసీ,ఇబిసి,కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కులములకు 2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి. కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంబంధించిన లబ్ధిదారులకు బిసి కార్పోరేషన్, విజయనగరం వారి ద్వారా వివిధ పథకముల ద్వారా సబ్సిడీ మంజూరు చేయుటకు గాను, దరఖాస్తు చేసుకోవచ్చు అని ఎంపిడిఓ దాస నాయక్ తెలిపారు. ఏపి-ఓబిఎంఎంఎస్ ద్వారా వారి పేరును ఆన్లైన్ లో నమోదు చేసుకొనుటకు తేదీ 30.01.2025 నుండి 07.02.2025 వరకు అవకాశం కల్పించబడినట్లు ఆయన తెలిపారు. బిసిలందరూ దరఖాస్తు చేసుకొనవచ్చును, అలాగే ఇబిసి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, కమ్మ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, రెడ్డి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, ఆర్య వైశ్య కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, క్షత్రియ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, బ్రాహ్మణ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు. బీసీ కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ బ్రాహ్మణ కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ ఋణముల మంజూరుకు నియమ నిబంధనలు అన్ని వనరులు కలుపుకుని పట్టణ ప్రాంతము వారి ఆదాయము రూ.1,03,000/- గ్రామీణ ప్రాంతము వారి ఆదాయము రూ.81,000/- లేదా అంతకంటే తక్కువగా ఉండవలెను. 21 నుండి 60 సం.ల మధ్య వయసు గలవారు అర్హులు. తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగియుండవలెను. ఒక కుటుంబము యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులు. వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు, పరిశ్రమలు, చిన్న తరహా వ్యాపారము, సేవలు, రవాణా విభాగము వంటి సెక్టార్లకు సంబందించిన యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేయబడును. పైన తెలిపిన విధంగా అర్హతలు కలిగిన వారు వెబ్సైటు (ఆన్లైన్) నందు తేదీ 30-1-2025 నుండి 7-02-2025 లోగా వారి వారి పేర్లను ఏపి-ఓబిఎంఎంఎస్ వెబ్సైటు నందు నమోదు చేసుకోవాలి. అని ఎంపిడిఓ దాస నాయక్ తెలిపారు.

ర్యాంకులు సాధించాలి

మొదటి, రెండవ ర్యాంకులు వచ్చిన వారికి ఫ్లైట్ జర్నీ సౌకర్యం కల్పిస్తాం.. సీఎం చంద్రబాబు దగ్గరికి తీసుకెళతాం..

విశాలాంధ్ర-ఉరవకొండ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా బాగా చదవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ అన్నారు. గురువారం మధ్యాహ్నం ఉరవకొండ పట్టణంలోని పాతపేటలో ఉన్న జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. భోజనం ఎలా ఉంది, కోడిగుడ్లు అందిస్తున్నారా అంటూ విద్యార్థులను మంత్రి అడిగి తెలుసుకోగా, భోజనం బాగుందని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాల విద్యార్థులు వచ్చే పదవ తరగతి పరీక్షల్లో మొదటి, రెండవ ర్యాంకులు సాధించాలని, ర్యాంకులు సాధించిన వారికి ఫ్లైట్ జర్నీ సౌకర్యం కల్పిస్తామని, సీఎం చంద్రబాబునాయుడు దగ్గరికి తీసుకెళ్లి అభినందిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రితో విద్యార్థులు కరాచలనం చేసేందుకు పోటీపడ్డారు. ఇందులోభాగంగా వంట మనుషులతో మాట్లాడి భోజనం నాణ్యతగా ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాప్తాడు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. గురువారం ఆత్మకూరు, కురుగుంట, రాప్తాడు, కనగానపల్లి, నాగసముద్రం గేట్, రామగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మీ ఆసుపత్రుల పరిధిలో రోజు ఎంత మంది ప్రజలు వైద్యం కోసం వస్తున్నారు. ఎంత మంది వైద్యులు, సిబ్బంది వివరాలను ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులలో చిన్న వాటికి కూడా అనంతపురం వెళ్లాలని సూచించవద్దని, ఏదైనా ప్రమాదం అనిపిస్తేనే పెద్దాసుపత్రికి రెఫర్ చేయాలన్నారు. సీజనల్‌గా వచ్చే వ్యాధుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్యులు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

బీసీ కార్పొరేషన్ రుణాలు దరఖాస్తుకు అవకాశం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బీసీ కార్పొరేషన్ మళ్లీ కళకళలాడుతోంది. ఐదేళ్ల తర్వాత లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు టీడీపీ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. బొమ్మనహాళ్ మండలంలో 47 యూనిటు సబ్సీడీ రూణాలు మంజురు అయ్యినట్లు గురువారం ఎంపీడీఓ విజయభాస్కర్ తెలిపారు. అసక్తిగలవారం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు. బిసీఎ18, బిసీబి13, బిసీడి6, బిసీఈ 6, కమ్మ1, రెడ్డి1, ఈబిసీ2 యూనిట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఫిబ్రవరి 7 వరకు దరఖాస్తులుకు అవకాశం కల్పించినట్లు ఎంపీడిఓ తెలిపారు. గత ఐదేళ్లుగా రూపాయి కూడా వైసీపీ ప్రభుత్వం బీసీలకు రుణాలను మంజురు చేయలేదు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకోవచ్చిందని యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యాడికిలో మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా గురువారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు .పండితుడు పూజారి దత్తు స్వామి మంత్రోచ్చారణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాత్మా గాంధీ అమరహే భారతమాతకు జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, ఆదిత్య పవన్, విశ్వనాథ్, రవ్వ రాము, కేద్రీనాథ్, జిఎస్టి రవి, ప్రదీప్ సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

విశాలాంధ్ర-రొళ్ల: ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఫిబ్రవరి 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా చేపట్టాలని ఆర్టీవో ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు,అగ్రికల్చర్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు,వెల్ఫేర్ అసిస్టెంట్లు,అంగన్వాడి వర్కర్లు మహిళ కానిస్టేబుల్,ఏఎన్ఎం లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వచ్చే నెల 1వ తేదీన ఉదయం 6 గంటలకు ఖచ్చితంగా గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ మొదలు పెట్టి మధ్యాహ్నంలోపు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్షావలి,ఎంపీడీవో రామారావు,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మైలారప్ప ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి గ్రామం నందు గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని కుష్టి వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుక్కపట్నం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించి, కుష్టు, లెప్రసీ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కుష్టి వ్యాధి లెప్రసీ వ్యాధి పట్ల తగు జాగ్రత్తలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ రామ్మోహన్, హెల్త్ సూపర్వైజర్ ఆబిద్, తదితరులు పాల్గొన్నారు.